


# మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 30, జూన్ 2025

4 పేజీలు




# అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజా శ్రేయస్సు కోరే దివాకర్ రెడ్డి









**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి ఘన సన్మానం..**

తుడా చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని తిరుపతి ఎంకే నాయుడు కాలనీకి చెందిన మధునాయుడు తన బంధువులు, మిత్రులు తో వెచ్చేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజా శ్రేయస్సు కోరే దివాకర్ రెడ్డి గారు తుడా చైర్మన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. శ్రీనివాసుని ఆశీస్సులతో ఆయన మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు.

**తుడా భివృద్ధికి తోడ్పాటును అందించండి: జిల్లా కలెక్టర్ ని కోరిన తుడా చైర్మన్..**

తుడా భివృద్ధికి అన్ని విధాల తోడ్పటును అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ గారిని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు కోరారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారిని తుడా డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం తుడా భివృద్ధిపై చర్చించారు. తుడా పరిధిలో చేస్తున్న అభివృద్ధి పనులను కలెక్టర్ కు వివరించారు. తుడా పరిధిలోని అన్ని నియోజకవర్గాలలోని గ్రామాలు, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని తుడా చైర్మన్ వివరించారు. అందుకు అవసరమయ్యే ఆదాయ వనరులపై దృష్టి సారించామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తుడా అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి ఘన సన్మానం..**

తుడా చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని మల్లవరం కు చెందిన మురళి, నాగరాజు తమ మిత్రులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజా శ్రేయస్సు కోరే దివాకర్ రెడ్డి గారు తుడా చైర్మెన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. శ్రీనివాసుని ఆశీస్సులతో ఆయన మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు.

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి అభినందనలు...**

తుడా చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్ వెంకటరమణ లేఔట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. దయ, దాన గుణం కలిగిన దివాకర్ రెడ్డి గారు తుడా చైర్మెన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు.


**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి ఘన సన్మానం..**

తుడా చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని తిరుపతి కి భార్గవ్ రెడ్డి,సందీప్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజా శ్రేయస్సు కోరే దివాకర్ రెడ్డి అన్న తుడా చైర్మెన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. శ్రీవారి ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని సన్మానించిన ప్రైవేట్ బౌన్సర్స్..**

తుడా చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని తిరుపతి పరిధిలోని ప్రవేట్ బౌన్సర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. దయ, దాన గుణం కలిగిన దివాకర్ రెడ్డి గారు తుడా చైర్మెన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడి సన్మాన సభలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్



కలికిరి జూన్ 29 మనం న్యూస్ : కలికిరి మండలం గుట్ట పాలెం గ్రామం వాడవాండ్లపల్లె కు చెందిన బర్నేపల్లి వెంకటనారాయణ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు. ఆయనకు వీడ్కోలు కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బర్నేపల్లి వెంకటనారాయణ ఆయన సతీమణి దంపతుల కు శాలువాలతో ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు రెడ్డెప్పరెడ్డి, మాజీ ఎంపీపీ నాగభూషణం రెడ్డి , మాజీ ఎంపీటీసీ జనార్ధన్ గౌడ్, వాటర్ షెడ్ రవి, శ్రీనివాస వర్మ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ అందిస్తున్న వివిధ సేవలపై భక్తుల నుండి
# విస్తృతంగా అభిప్రాయ సేకరణ



తిరుమల,జూన్ 29,మనం న్యూస్: టీటీడీ భక్తులకు అందిస్తున్న వివిధ సేవలను ఎప్పటికప్పుడు మరింత మెరుగుపరచడంలో భాగంగా గత కొంత కాలంగా భక్తుల నుండి విలువైన అభిప్రాయాల్ని వివిధ రకాల అభిప్రాయ సర్వేల ద్వారా సేకరించడం ప్రారంభించింది.ఐవీఆర్ఎస్, వాట్సప్ ఈ సర్వే, శ్రీవారి సేవకుల ద్వారా మాన్యువల్ సర్వే లను ప్రారంభించి టీటీడీ భక్తుల నుండి అభిప్రాయాలు తీసుకుంటోంది.

**ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ**

ఈ ఎలక్ట్రానిక్ సర్వే విధాన%శీ% ద్వారా భక్తులు తిరుమల యాత్ర పూర్తి అనుభవం, అన్న ప్రసాదం, కళ్యాణ కట్ట, శ్రీవారి ఆలయం, వసతి, క్యూ లైన్ల నిర్వహణ మరియు లగేజ్ కౌంటర్ల పై మొత్తం 16 ప్రశ్నలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు.

**వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ**

తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే (వాట్సాప్ నెం: 9399399399) టీటీడీ అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. ఇక్కడ భక్తులు తమ పేరు, విభాగం (అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైనవి)ను ఎంచుకోని వారి అభిప్రాయాలను తెలుపవలసి ఉంటుంది


**శ్రీవారి సేవకుల ద్వారా అభిప్రాయ సేకరణ**

తిరుమల, తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో టీటీడీ భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై ప్రత్యక్షంగా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతోంది.ఈ విధానంలో శ్రీవారి సేవకులు టీటీడీ రూపొందించిన ప్రశ్నావళితో కూడిన అప్లికేషన్ ను తమ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకుని భక్తుల నుండి అభిప్రాయాలు సేకరిస్తారు.త్వరలోనే టీటీడీ మొబైల్ యాప్ మరియు టిటిడి బుకింగ్ పోర్టల్ నుండి భక్తులు యొక్క విలువైన సలహాలు సూచనలు తీసుకొనడానికి అప్లికేషన్ రూపొందించ బడుతున్నది. భక్తుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ, సేవలను మరింత మెరుగుపరచడం కోసం ఈ సర్వేల ద్వారా వారి ప్రత్యక్ష అనుభవాలను సేకరించడం జరుగుతోంది.ఈ విధానాల ద్వారా భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేసి ఆన్ లైన్ సేవలను మెరుగుపరిచేందుకు తోడ్పడాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవచింతనను పెంపొందించుకోవాలి

**టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు**

**శ్రీ వారాహి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు.**






శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు రామచంద్రపురం: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవచింతలను పెంపొందించుకొని, ప్రశాంతమైన ఆధ్యాత్మిక జీవితాన్ని గడపాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల చైర్మన్ బి.ఆర్ నాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శక్తి పీఠం కార్యనిర్వాహకులు శ్రీకాంత్, ప్రసాద్, సుధారాణి, అర్చకులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. శ్రీ రక్త పంచమివారాహి, శ్రీ మరకత శక్తి కాళీదేవి, శ్రీ మరకత సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి, శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామిలను టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం స్వీకరించి టీటీడీ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు మాట్లాడుతూ, శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించి స్వామి, మాతాజీ వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శ్రీ శక్తి పీఠంలో చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారని కితాపించారు. ఈ పీఠంలో పూజా కైంకర్యాలు, అన్నదానం చాలా బాగా చేస్తున్నారని చెప్పారు. ఈ పీఠాన్ని సందర్శిస్తే కష్టాలు తీరుతాయనే విశ్వాసంతో భక్తులు విశేషంగా వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ రక్త పంచమి అలంకరణలో శ్రీ వారాహి దేవి.శ్రీ వారాహి దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాలు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి, శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామిలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఆదివారం శ్రీ రక్త పంచమి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయం పంచామృత అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారుఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, ఓం శక్తి నామ స్మరణల నడుమ ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. వీఐపీలు,భక్తులు విశేషంగా పాల్గొనడంతో శక్తిపీఠం భక్తులతో కటకటలాడింది. 10 వేల మంది అమ్మవారిని దర్శించుకున్నారని, భక్తులకు అమ్మవారి అన్న ప్రసాదాలను అందజేశామని కార్యనిర్వహకులు శ్రీకాంత్, ప్రసాద్, సుధారాణి భక్తులు పాల్గొన్నారు.



## వారాహి అమ్మవారి పుష్ప పల్లకి సేవలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ దంపతులు




కలికిరి జూన్ 29 మనం న్యూస్ :వారాహి అమ్మ వారి దేవీ నవరాత్రుల లో భాగంగా కలికిరి గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం లో వారాహి అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మూడవ రోజు పంచమి ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం వారాహి అమ్మవారికి ప్రత్యేక రథంపై పుష్ప పల్లకి సేవను నిర్వహించారు. ఈ పుష్ప పల్లకి సేవకు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆయన సతీమణి నల్లారి తనూజ రెడ్డి దంపతులు హాజరయ్యారు. వారికి వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నల్లారి దంపతులు ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు అమ్మవారి భక్తులు నల్లారి అభిమానులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నల్లారి చంద్ర కుమార్ రెడ్డి, నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు రెడ్డెప్పరెడ్డి, ఎర్రం రెడ్డి వాటర్ షెడ్ రవి, వైజాగ్ భాషా,అగస్తీశ్వర, సిబ్బాల దినకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలనజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



శాంతిపురం మండలం జూన్ 29 మనం న్యూస్: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆయన పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలను ముందస్తు పర్యటన ఏర్పాట్లలో భాగంగా ఆదివారం కలెక్టర్ సుమిత్ కుమార్, కడా పీడీ వికాస్ మర్మత్ ఏర్పాట్లు పనులను పరిశీలించారు. తుమ్మిశి పంచాయతీ దుంకుమానిపల్లెవద్ద హెలిప్యాడ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలుచేశారు.అనంతరం తిమ్మరాజుపల్లె చేరుకుని, స్థానికులతోను, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. బహిరంగ సభ ఏర్పాట్ల గురించి చర్చించారు.కుప్పం మండల సచివాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వారివారి శాఖల పరిధిలో జరుగున్న అభివృద్ధి పనులపై సమగ్ర డీపీఆర్ తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. రేపటి రోజు ముఖ్యమంత్రి పర్యటన సంబంధించిన కార్యక్రమాలపై అధికారికంగా ప్రకటన విడుదల చేస్తామన్నారు.



## శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.51 లక్షలు విరాళం

తిరుమల,జూన్ 29,మనం న్యూస్: చెన్నైకు చెందిన టీవీఎస్ క్యాపిటల్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.51 లక్షలు విరాళంగా అందించింది.ఈ విరాళం కు సంబంధించిన చెక్కును సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ శ్రీనివాసన్ ఆదివారం సాయంత్రం టీటీడీ అడిషనల్ ఈవో సీ.హెచ్.వెంకయ్య చౌదరికి తిరుమల లోని వారి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

# పోలవరం పాఠశాలలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



పూతలపట్టు జూన్ 29 (మనం న్యూస్): పూతలపట్టు మండలం పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం పూర్వం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అప్పట్లో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు 1981-82 నుండి1985-86 వరకు విద్యాభ్యాసం చేసిన ఆనాటి విద్యార్థులు పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది వివిధ ప్రాంతాలలో, వివిధ హోదాలలో జీవితాలను గడుపుతున్న ఆనాటి విద్యార్థులు, విద్యను నేర్పిన ఆనాటి గురువులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కలసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 45 ఏళ్ల తర్వాత ఒకరిని ఒకరు కలుసుకోవడం, గత స్మృతులను నెమరు వేసుకుని వారి వయస్సును కూడా మరిచిపోయి ఎంతో ఆప్యాయంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఇక్కడ ఎంతో ఉత్సాహంగా గడిపారు. 1981-82 నుండి1985-86 వరకు పదో తరగతి చదువుకున్న అప్పటి విద్యార్థులందరూ తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో అపూర్వంగా కలుసుకున్నారు. ఆయా సమయాల్లో తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించుకున్నారు. తమకు బోధించి ఉపాధ్యాయులే కాకుండా, ఆయా సమయాల్లో చదువుకున్న విద్యార్థులు కూడా వివిధ వృత్తుల్లో స్థిరపడి, కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు ఉండటం గమనించదగ్గ అంశం. ఆ సమయంలో బోధించిన ఉపాధ్యాయులు జయరాం రెడ్డి, మనీ, వనజ, శ్యామల పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలకు వారు వితరణగా సౌండ్ సిస్టం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టులో గంజాయి మత్తులో ఊగుతున్న యువత

### గంజాయి గ్యాంగ్ లీడర్ ను పట్టుకోండి

### యువకుల తల్లిదండ్రుల ఆవేదన

పూతలపట్టు జూన్ 29 (మనం న్యూస్): మండల కేంద్రమైన పూతలపట్టు లోకొంతమంది యువకులు గంజాయి మత్తులో ఊగు తున్నారు గత రెండు సంవత్సరాలగా ఇలాంటి సంఘటనల జరుగుతున్నాయి పూతలపట్టు అమ్మేపల్లి వడ్డేపల్లి గ్రామం నందు కొంతమంది యువకులు గంజాయి మత్తుకు బానిసై కొంతమంది ఆసుపత్రిపాలైన సంఘటనలు కూడా జరిగింది ఈ మత్తుకు బానిసైన వారు కేవలం ఇంటర్మీడియట్ చదివే యువకులు గంజాయి తాగి తమిళనాడు రాష్ట్రం వేలూరు సమీపానగల బాగాయం ఆసుపత్రి నందు కూడా చికిత్సల పొందారు ఎలాంటి సంఘటనలు కూడా ఎన్నో జరిగింది ఆ మత్తులో వారు ఏమి చేస్తారో తెలియని పరిస్థితి నెలకొని ఉంది సుమారు 7 నెలల క్రితం బజార్ వీధిలో నడుచుకుంటూ వెళుతున్న ఒక వ్యక్తిని గంజాయి మత్తులో ఒక కుర్రవాడు కర్రలతో కొట్టి చంపడానికి కూడా ప్రయత్నం కూడా చేయడం జరిగింది ఆ సంఘటన జరిగింది కొన్ని గంటలకు ముందే పూతలపట్టు ఐరోడ్డు నందు ఒక ఆటో నడుపుతున్న వ్యక్తిని కొట్టిచేతిలో బీరు బాటిల్ పట్టుకుని వారపు సొంత గేటు ఆవరణంలో వద్ద ఉన్న ఒక స్కూటర్ నడుపుతున్న వ్యక్తినికొట్టి బజారు వీధి నందు వీరవహారం చేసిన సంఘటన కూడా ఎన్నో జరిగింది పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలు ఏమైపోతారు అని భయపడి పూతలపట్టు పోలీసులకు అప్పట్లో ఫిర్యాదు చేసినప్పటికీ వారు వారిని పిలిపించి మందలించి పంపివేసిన సంఘటనలు కూడా తెలిసిన విషయమే ఈ విషయంపై బయటకు ఎక్కడైనా చెప్పుకుంటే గంజాయి మత్తులో యువకులు వచ్చి ఏం చేస్తారో అని కొంతమంది బాధ్యత తల్లిదండ్రులు చెప్పుకోవడం కోసం భయపడుతున్నారు యువకులు గంజాయి సరఫరా చేసే పూతలపట్టుకు చెందిన ఒక గ్యాంగ్ లీడర్ ఉన్నాడని అందరికీ తెలిసినప్పటికీ అతని పేరు చెప్పడానికి ప్రజలు వణికిపోతునా ్నరు చెపితే ఆ మత్తులో వారిని ఏమి చేస్తారో నని ఒక భయం చెప్పకుంటే తమ బిడ్డలు నాశనమైపోతారని భయంతో పిల్లల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు వారి పేర్లు చెప్పడానికి ఒకపక్క భయపడుతూనే వారి పోలికల గురించి టీ స్టాల్ వద్ద సంత గేట్ వద్ద చెప్పుకుంటున్న సంభాషణ మనం న్యూస్ దృష్టికి వచ్చింది ఈ విషయమై మనం న్యూస్ కొంతమందిని ఆరా తీయగా వారి పేరు బయటకు చెప్పనంటే మేము చెబుతాము అయితే వారి పేర్లు మాత్రం చెప్పము వారి పోలికల గురించి మాత్రమే చెపుతామంటూ దేవుడి మీద ప్రమాణం చేస్తేనే వారి గుర్తులు కూడా చెప్తామంటూ కొంతమంది భయంతో కొన్ని విషయాలు బయటపెట్టారు వాళ్ళు చూడడానికి చదువుకున్న యువకులుగా కనిపించరు వారి తల కటింగ్ షేవింగ్ వింత విచిత్రంగా పెట్టుకుని పూతలపట్టు బజారు వీధిలో కొన్ని దుకాణాల నందు పనిచేస్తు ఉన్నారు వారిని చూస్తే ఈజీగా పట్టుకుని అవకాశం ఉంది 1000 మంది జనాభాలో వారిని నిలబెడితే అట్టాగే గుర్తుపట్టే విధంగా వింతగా ఉంటారు మరో పక్క టీ దుకాణం తెరవక ముందే దుకాణం వద్ద కూర్చొని ఆ కొంత మంది యువకులు సిగరెట్లు గంజాయి నింపుకొని లాగుతూ ఉంటారు సాయంత్రం వేళ జిల్లా పరిషత్ పాఠశాల ఆరవణ గ్రౌండ్ వారపు సంత షెడ్డుకింద కూర్చుని ఉంటారని ప్రజలు అంటున్నారు వారి పేర్లు చెబితే పోలీసులు మీకు ఎవరు చెప్పారు నీకు ఎలా తెలుసు అంటూ మమ్మల్ని వేధిస్తారని భయానికి లోనై చెప్పడానికి మేము భయపడుతున్నామని ప్రజలు అనుకుంటున్నారు ఎలాగైనా గంజాయి గ్యాంగ్ లీడర్ ను పట్టుకొని మా పిల్లల భవిష్యత్తుకు ఒకసారి చూపించాలని పిల్లల తల్లిదండ్రులు అటు ప్రజలు కోరుకుంటున్నారు

# లయన్స్ క్లబ్ మరియు పి ఈఎస్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్





రామ కుప్పం జూన్29 మనం న్యూస్: రామకుప్పం మండలం సంబంధించి పిఎంకె తాండా గ్రామంలో లయన్స్ క్లబ్ కుప్పం మరియు పి ఈ ఎస్ మెడికల్ కాలేజీ %డ% హాస్పిటల్, కుప్పం వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరం లో ఉచితంగా బీపీ, షుగర్ , ఎముకలు, స్త్రీ గర్భకోశ వ్యాధులు, కీళ్లు, గొంతు నొప్పి , చెవి , ముక్కు మొదలగు అన్ని వ్యాధులకు ఉచితంగా చూడటం మరియు మందులను ఇవ్వడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరానికి 200 మందికి పైగా పరీక్షించుకొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ మరియు గ్రామ పెద్దలు మునిరాజ్ నాయక్ మాట్లాడుతూ గ్రామం లోని పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యం అందించాలనే ఉదేశంతో ఈ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇలాంటి కార్యక్రమం తరచుగా నిర్వహిస్తే బాగుంటుందని పేద ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ఎం ఎస్ కృష్ణా నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మునిరాజు నాయక్ పంచాయితీ అధ్యక్షులు, ధనపాల్ నాయక్, మురళి నాయక్ ,చంద్రబాబు నాయక్, కృష్ణా నాయక్, సుధాకర్ నాయక్ , గజేంద్ర నాయక్ , కుమార్ నాయక్ , అనిల్ నాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు సెంథిల్ కుమార్ , ప్రసాద్ , చరణ్, డా. కృష్ణమూర్తి , ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

### రాష్ట్ర వ్యవసాయ సంఘ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

### మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలి: జిల్లా కార్యదర్శి హేమలత డిమాండ్.

### మామిడి రైతులకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలి.





రామచంద్రపురం: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని రాష్ట్ర వ్యవసాయ సంఘం కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం మండలంలోని పివిపురం పంచాయతీ, రామిరెడ్డి పురం గ్రామంలో మామిడి చెట్లు నరికేసిన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి పంటకు ప్రభుత్వం ప్రకటించిన కేజీకి రూ. 12 రూపాయలు అందేటట్లు ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకటనలకే పరిమితమవు తున్నదని, మామిడి గుజ్జు ఫ్యాక్టరీల యజమానులు, వ్యాపాంస్తులు సిండికేటై రైతుల నుంచి రెండు రూపాయలకు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కేజీ ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయని గుజ్జు పరిశ్రమలు, వ్యాపారస్తులపై ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మామిడి పంటకు భవిష్యత్తులో మద్దతు ధర కూడా కరువు అవుతుందని మామిడి చెట్లు నరికేసి ప్రత్యామ్నాయ పంటలైన వరి, వేరుశనగ పంటలు పండించడానికి మొ గ్గుచూపుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి హేమలత మాట్లాడుతూ రాష్ట్రంలో పొగాకు, మిర్చికి బోర్డులు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తు న్నప్పుడు.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మామిడి పంటకు ఎందుకు మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయరని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మామిడి రైతులపై మమకారం ఉంటే వెంటనే మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మామిడి రైతులకు ప్రభుత్వమే కేజీకి రూ.12 రూపాయలు మద్దతు ధర చెల్లించి మామిడికాయలను కొనుగోలు చేయాలని సూచించారు. మామిడి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50వేల రూపా యలను అందజేయాలన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి ైతులను ఆదుకునేందుకు గుజ్జు ఫ్యాక్టరీల యజమానులపై కఠిన చర్యలు తీసుకుని, మామిడి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. గంగిరెడ్డి పల్లెలో జయరామిరెడ్డి అనే రైతు మామిడి చెట్లను తొలగించి ప్రత్యామ్నాయ పంటలైన వరి, వేరుశనగ పంటలు పండించడాని రాష్ట్ర వ్యవసాయ సంఘం నాయకులు పరిశీలించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతుల కష్టపడి పండించిన పంటలను తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఆదానీ, అంబానీలకు మేలు చేకూర్చేలా వ్యవహరిస్తున్నారని విమర్శలు గుర్తించారు. భవిష్యత్తులో మామిడి పంట సాగుకు ఖర్చు చేసిన డబ్బులు కూడా రాకపోవడంతో మామిడి ఆ రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని రైతు గిరీష్, రిత్విష్లు రాష్ట్ర వ్యవసాయ సంఘ నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# క్రికెట్ లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారు

### సిడిసిఏ జిల్లా అధ్యక్షులు విజయకుమార్

### అండర్ 15 ఉమెన్స్ జట్టుకు ఘన సన్మానం





తిరుపతి,జూన్ 29 మనం న్యూస్ : క్రికెట్ లో పురుషులతో సమానంగా మహిళా క్రీడాకారులు ఎంతో గొప్పగా రాణిస్తున్నారని వారిని మరింత ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయి క్రికెట్ ఆడగలరని చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)తెలిపారు. జూన్ 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నెల్లూరులో జరిగిన ఏసిఏ సౌత్ జోన్ అండర్ 15 ఉమెన్స్ వన్డే ఇంటర్ డిస్టిక్ మ్యాచ్లలో చిత్తూరు జిల్లా జట్టు వరుసగా నెల్లూరు, కర్నూలు,అనంతపురం,కడప జట్లుపై విజయం సాధించి ఫైనల్ విజేతగా నిలిచింది.ఈ మ్యాచ్ లకు అనిత కోచ్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఓ ప్రముఖ హోటల్లో చిత్తూరు జిల్లా అండర్ 15 ఉమెన్స్ జట్టును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రికెట్ విజయ్ మాట్లాడుతూ నెల్లూరులో జరిగిన ఇంటర్ డిస్టిక్ మ్యాచ్లలో చిత్తూరు జిట్టు ఘనవిజయం సాధించడం అభినందనీయమన్నారు.జిల్లా మహిళా క్రీడాకారులకు మరింత సదుపాయాలు కల్పించేందుకు ఎసిఏ సిద్ధంగా ఉందన్నారు. అందులో భాగంగానే తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఉమెన్స్ క్రికెట్ అకాడమీ తీసుకొచ్చేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.మహిళా క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో అన్ని ఫార్మేట్ లలో రాణించగలరని ఆశిస్తున్నామన్నారు.వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించా లని క్రికెట్ విజయ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఊక విజయ్ కుమార్,కార్పొరేటర్లు నరసింహచారి ,నరేంద్ర,సిడిసిఏ కార్యదర్శి రవి,కోశాధికారి గిరి ప్రకాష్,ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి,శ్రీధర్ జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్,సభ్యులు కోలా హరిప్రసాద్,దివాకర్,రవి, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, గాలి వేణుగోపాల్ నాయుడు, శివప్రసాద్,రమణ,ప్రకాష్,అండర్ 15 క్రికెట్ క్రీడాకారులు,కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## మొహారం వేడుకలకు అంకురార్పణ



రామసముద్రం, జూన్ 29 మనం న్యూస్: మండలం లో మొహారం వేడుకలకు అంకురార్పణ జరిగింది. అగ్నిగుండానికి ప్రత్యేక ప్రార్తనలు చేసి గంధం,సాబ్రాని,పూలు చల్లి గుండాన్ని మూడు సార్లు తవ్వి ప్రారంభించారు.పురాతన కాలం నుండి ప్రతి ఏడాది మండలం లోని తిరుమలరెడ్డిపల్లె దిగువపేట,ఎగువపేట ఆర్.నడింపల్లె, లలో మోహారం వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు . అంకురార్పణ రోజు నుండి ముడునాళ్ళు,ఏడూనాళ్ళు,తొమ్మిది నాళ్ళు ఇలా తొమ్మిది రోజుల వరకు పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.మత సామరస్యంగా, కులమతాలకు అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తారు. తొమ్మిదవరోజు తిరుమలరెడ్డిపల్లె,ఆర్ నడింపల్లె దిగువపేట,ఎగువపేట నుండి ప్రత్యేక ప్రభలతో కూడిన పీర్లను ఊరేగింపు చేస్తారు .ఈ వేడుకలు చూడడానికి మండలంలోని ప్రజలే కాకుండా ఇతర జిల్లా నుండి కాకుండా కర్ణాటక, తెలంగాణ,తమిళనాడు రాష్ట్రల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

## ఆర్థిక ఇబ్బందులతో వెక్తి ఆత్మ హత్య యత్నం



రామసముద్రం, జులై 29 మనం న్యూస్:వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన రామసముద్రం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు వివరాల మేరకు గజ్జి గాని పల్లి కి చెందిన వినోద్ కుమార్ ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే రామసముద్రం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చింతలగుంట గ్రామంలో ప్రచార రథం ఊరేగింపు



వెదురు కుప్పం మనం న్యూస్ జూన్ 29 : వెదురు కుప్పం మండలం నల్ల వెంగణం పల్లి పంచాయతీ చింతలగుంట గ్రామంలో ఆదివారం రాత్రి అయోధ్య నగరం నుండి వచ్చిన సీతారామ లక్ష్మణ సమేత రథం ఆ ఊరి గ్రామస్తులు ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి దర్శనం పుచ్చుకున్నారు. అదేవిధంగా శ్రీరామ రథం కు స్వాగతం పలికిన ఎదురుకుపో మండలం ధర్మకర్తల పూజకులు సంఘం కార్యకర్తలు భజన బృందాల భక్తులు గ్రామాల వారు. ఆలయ అర్చకులు వై మురుగేష్, ఆ ఊరి గ్రామస్తులు తండోప దండాలుగా తరలివచ్చి ఆ రథాన్ని ప్రతి ఇంటి దగ్గరికి తీసుకువెళ్లి తీర్థ ప్రసాదాలు అందజేసి దర్శనం కల్పించడం జరిగింది. ఓరి గ్రామస్తులు యువకులు మహిళలు శ్రీరామ రథాన్ని ఊరేగింపుగా పెద్ద పండుగ జరుపుకోవడం జరిగింది.

## ఆల్ ఇండియా గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా వేలూరు సుబ్రహ్మణ్యం



చౌడేపల్లి జూన్ 29 మనం న్యూస్: ఆదివారం పుంగనూరు తపాలా శాఖ బ్రాంచ్ లో ఆల్ ఇండియా గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగుల సంఘం ఎన్నికలలో కార్యదర్శిగా వేలూరు సుబ్రహ్మణ్యం అధ్యక్షుడిగా కుదురు చిమనపల్లి బ్రాంచ్ నారాయణరెడ్డి కోశాధికారిగా కృష్ణమూర్తి లు ఎన్నికైనట్లు వారు తెలిపారు. గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగుల సంఘం తరపున ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏలూరు సుబ్రహ్మణ్యం తెలిపారు


## ఘోర రోడ్డు ప్రమాదం ....ఒక వ్యక్తి మృతి..



ఎస్ఆర్ పురం జూన్ 29 మనం న్యూస్..మండలంలోని చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి మర్రిపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ప్రమాదంలో తల మొండెం వేరవడంతో ఒక వ్యక్తి మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు వెదురుకుప్ప మండలం పెరుమాలపల్లి గ్రామానికి చెందిన రమేష్ (44) మండలంలోని ఎస్ఆర్ పురం మండలంలోని క్షీరసముద్రం గ్రామంలో వారి సమీప బంధువు అనారోగ్యంతో మృతి చెందడంతో.. దహన క్రియలకు హాజరై తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరుతుండగా చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి మర్రిపల్లి గ్రామం వద్ద గ్రానైట్ లోడ్తో వస్తున్న టాటా ఏసీ వాహనం వేగంగా వచ్చి బలంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ ప్రమాదంలో రమేష్ తల మొండెం వేరై తల ఎగిరి పొలాల్లో పడింది..డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంతోవాహనం నడపడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని ఆవులు మేపుతున్న స్థానికులు అన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి. రమేష్ మృదేహాన్ని పోస్టార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుమన్ తెలిపారు..

## తిరుమల జీఎన్సీ టోల్ గేట్ వద్ద కారు దగ్ధం

### తృటిలో తప్పిన ప్రమాదం



తిరుమల,జూన్ 29,మనం న్యూస్:తిరుమలలో శ్రీవారి భక్తులకు భారీ ప్రమాదం త్రుటిలో తప్పింది శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు చేరుకున్న శ్రీవారి భక్తుల కారులో మంటలు చెలరేగి కారు పాక్షికంగా దగ్ధమైంది సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.కర్ణాటక రాష్ట్రంలోని ముళబాగిలుకు చెందిన భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుపతి నుండి తిరుమలకు కారులో బయలుదేరారు తిరుమల జీఎన్సీ టోల్ గేట్ వద్దకు రాగానే కారులో మంటలు చెలరేగాయి. మంటలను గుర్తించిన భక్తులు వెంటనే అప్రమత్తమయ్యి కారును రోడ్డు పక్కకు నిలిపివేసి కారు దిగి దూరంగా వెళ్లిపోయారు. విషయం తెలిసిన వెంటనే విజిలెన్స్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు.సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్కు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే గతంలో కూడా మూడు కార్లు రెనాల్ట్ డస్టర్ కంపెనీకి చెందినవి తిరుమలలో అగ్నికి ఆహుతి అయ్యాయి.

## వైష్ణవ దేవి నవరాత్రుల్లో నాలుగో రోజు రక్తపంచమిగా అమ్మవారు



చౌడేపల్లి జూన్ 29 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో వారాహి నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజున సందర్భంగా రక్తపంచమి వైష్ణవి దేవి గా అమ్మవారు దర్శనమిచ్చారు ఈ రోజున అమ్మవారిని దర్శించుకున్న వారికి సత్సంతానం నవగ్రహ దోష నిర్మూలన సర్వ కార్యసిద్ధి భూ గృహ సమస్య పరిష్కారం జరుగుతుందని ఆలయ అర్చకురాలు శ్రావణి తెలియజేశారు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ అందజేశారు తెల్ల నీళ్లపల్లి గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి శంకరమ్మలు ఉభయ దారులుగా వ్యవహరించారు.

## భక్తులతో కిక్కిరిసిన బోయకొండ





చౌడేపల్లి జూన్ 29 మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది ఆషాడ మాసం తొలి ఆదివారం కావడంతో కర్ణాటక తమిళనాడు తెలంగాణ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు తరలిరావడంతో బోయకొండ భక్తజనసంద్రమైంది కొండ దినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారిని దివ్యంగా సుందరంగా అలంకరించారు అంతేకాకుండా ఆషాడ మాసం తొలి ఆదివారం కావడంతో ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు ఈ అలంకరణకు బెంగళూరుకు చెందిన గాయత్రి ఫ్లవర్ స్టాల్ కృష్ణ ఉభయ దారుడుగా వ్యవహరించారు ఎక్కడ చూసినా కొండపై భక్తులు అధిక సంఖ్యలో కనిపించారు అక్కడక్కడ భక్తులే యాత్రికులకు ఉచిత అన్న ప్రసాదం అందించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార సిబ్బంది అర్చకులు అధిక సంఖ్యలో వచ్చిన యాత్రికులకు సేవలు అందించారు.

## ఆషాడ మాస ప్రారంభం శ్రీసత్యమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలు.



పీలేరుజూన్ 29 మనం న్యూస్: పీలేరు నియోజకవర్గం గండబోయినపల్లి గ్రామంలో ఆషాడ మాస ప్రారంభం సందర్భంగా కోటలో సత్యమ్మ తల్లికి ఆదివారం ఉదయం ఇట్లంవారిపల్లి సత్యనారాయణరెడ్డి కుమార్తె అల్లుడు, కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రీతికరమైన చీర సారెను సమర్పించి అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా స్వయంభు సత్యమ్మ తల్లికి చీరసారే సమర్పించి గ్రామ దేవతకు మొక్కులు మొక్కుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అభిషేకం కార్యక్రమంలో పాల్గొని దర్శనం చేసుకోని తీర్థ ప్రసాదాలు వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఇట్లంవారి పల్లి సత్యనారాయణ రెడ్డి కుటుంబసభ్యులు బంధువులు, శ్రేయోభిలాషులు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి ప్రభాకర్ రెడ్డి చక్రపాణి రమేష్ గుర్రప్ప అమర్నాథ్ రెడ్డి ఓబుల్ రెడ్డి చిన్నపరెడ్డి ఆలయ అర్చకులు ఉత్తన్న పూజారికృష్ణయ్య ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ క్షేత్రంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**అక్షయ క్షేత్రంలో అనాథ పిల్లలకు బ్రెడ్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ**



రామచంద్రపురం: చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అక్షయ క్షేత్రంలో అత్యంత వేడుకగా సాగాయి. తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం సమీపంలో గల అక్షయ క్షేత్రంలో ఆదివారం మోహిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. అనేక మంది అనాధ పిల్లల మధ్య భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. బ్రెడ్ లు, స్వీట్లు పండ్లు అనాధ పిల్లలందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభిమానులు కుప్పి రెడ్డి భాస్కర్ రెడ్డి, చెంగల్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, రఫీ, శేషా రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, పార్థసారథి, వెంకటరమణ నాయక్, మోహన్ రెడ్డి, వేంకటేశ్వర్లు, నాగరాజు రెడ్డి, మహేంద్ర, జగన్, చరణ్, ఓం ప్రకాష్, భూపాల్, గిరి, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 30వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు







తిరుచానూరు, జూన్ 29 (మనం న్యూస్) వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక తిరుచానూరు శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విశాఖపట్నం మయూరి నృత్య నికేతన్, నాట్యాచారులు ఉషారాణి వారి చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గజాననయుతం అంటూ సాగే ఈ పాటతో మొదలై బ్రహ్మాంజలి, అదివో అల్లాదివో శ్రీ హరి వాసము, గజవధన బెదువే, శ్రీమన్ నారాయణ, జాతీశ్వరం, తరంగం, గణేష్ కవుతువం, రామాయణ శబ్దం, నారాయణ గోవింద హరి, గరుడ గమన రారా తదితెర పాటలకు కళాకారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం పరిపాలన అధికారి (ఏఓ)సుధాకర్ పర్యవేక్షించి కళాకారులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకురాలు ఉషా రాణి, ఏఈ రాధాకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాకర్స్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ మీట్

**సెప్టెంబర్ 28న పార్వతీపురంలో సదస్సు**

**సభ్యత్వం, కొత్త క్లబ్బుల ఏర్పాటుకు కృషి**




తిరుపతి, జూన్ 29: వాకర్స్ ఇంటర్నేషనల్ 163వ కౌన్సిల్ మీట్ ఆదివారం తిరుపతిలో ఘనంగా జరిగింది. వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ప్రభావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. సభ్యత్వం నూతనంగా క్లబ్బుల ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. వాకర్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్, ఎలక్ట్ గవర్నర్స్ ఈ కార్యక్రమంలో హాజరై ప్రసంగించారు. ఎలెక్ట్ గవర్నర్ డాక్టర్ పాతపాటి రవిరాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో కౌన్సిల్ మీట్ ను సెప్టెంబర్ నెల 28వ తేదీ ఆదివారం పార్వతీపురంలో నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. 163వ కౌన్సిల్ మీట్ పవిత్ర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలో జరగడం అభినందనీయమన్నారు. డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం వైజాగ్ లో ఆల్వార్ దాస్ ఆధ్వర్యంలో పదిమంది సభ్యులతో ఏర్పడిన వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ నేడు అయిదు లక్షల మంది సభ్యులు కలిగి ఉన్నారన్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను పది లక్షలకు చేర్చి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. పాస్ట్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ రామానందం మాట్లాడుతూ నూతనంగా ఎలక్టయినా గవర్నర్లకు విధివిధానాలను వివరించి ప్రతి మూడు నెలలకు ఒకసారి కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ శర్మ మాట్లాడుతూ సభ్యత్వ సంఖ్యను పెంచి క్లబ్బులను నూతనంగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన ప్రముఖ వాకర్స్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, డాక్టర్ రవి రాజు, డాక్టర్ రమానందం, డాక్టర్ శర్మ, సీతారామయ్య, కృష్ణకుమారి, సుబ్బారెడ్డి, నాగభూషణం, ఐజాక్, డాక్టర్ విజయలక్ష్మి,కోనేటి రవిరాజు, మాధవ నాయుడు, అమర్నాథ్, శ్రీ వినాయక సాగర వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, శరత్ కుమార్ రాజు, పేరూరు సుధాకర్ రెడ్డి, కృష్ణారావు,గోపి, చల్ల ముని కృష్ణయ్య,ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, రావు కృష్ణారావు, సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన పలమనేరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ప్రతినిధులు






పలమనేరు జూన్ 28 మనం న్యూస్: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంపలమనేరు: ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా సభ్యులు, పట్టణంలోని చెన్నై - బెంగళూరు జాతీయ రహదారి పైన క్లాక్ టవర్ వద్ద ధర్నా నిరసన చేపట్టారు.హైదరాబాద్ లోని మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా మీడియా స్వేచ్ఛను హరిస్తూ బి.ఆర్.ఎస్ శ్రేణుల వ్యవహార శైలిని దుయ్యబట్టారు దాడికి కారణమైన వ్యక్తులను శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమం పలమనేరు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమేష్, ప్రింట్ మీడియా అధ్యక్షులు శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.టీవీ9 నాగరాజు, టీవీ5 శరత్, 10టీవీ బాబు, సివిఆర్ మోహన్, ఎన్.టీ.వీ భార్గవ్, 1టీవీ మహబూబ్, జీ తెలుగు హేమంత్, స్వతంత్ర టీ.వీ మస్తాన్, ఏ.బీ.ఎన్. పవన్, సుమన్ టీ.వీ గుణ, డి.డి న్యూస్ మస్తాన్, మహా న్యూస్ దేవేంద్ర, మరియు ప్రింట్ మీడియా అధ్యక్షులు శ్యామ్, కార్యదర్శి దిలీప్, సభ్యులు అనిల్, త్యాగరాజులు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జూనియర్స్ సిపిఎల్ -1 ప్రారంభం

**పోస్టర్ ఆవిష్కరించిన సిడిసిఏ అధ్యక్షుడు విజయ్ కుమార్**

**చిన్న వయసు నుంచే క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం**

**8 టీం లతో జూనియర్ సిపిఎల్-1**

**లైవ్ లో 20-20 మ్యాచ్ లు నిర్వహణ**

**జిల్లా అధ్యక్షులు విజయకుమార్ క్రికెట్ విజయ్**




తిరుపతి,జూన్ 29 మనం న్యూస్ : రాష్ట్రస్థాయిలో ఎక్కడా లేనివిధంగా తిరుపతిలో నిర్వహించిన చిత్తూరు ప్రీమియర్ లీగ్ వన్(సిపిఎల్ -1) ఎంతో సక్సెస్ అయిన విషయం అందరికీ తెలిసిందే.ఈ సిపిఎల్ ద్వారా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఎపిఎ)కి మొట్టమొదటిసారిగా 60 మంది రిజిస్టర్ చేసుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు.అదే తరహాలో చిన్న వయసు నుంచి క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 12 సంవత్సరాల పైన 16 సంవత్సరాల లోపు వయసు గల క్రికెట్ క్రీడాకారులకు జూనియర్స్ సిపిఎల్ -1 నిర్వహిస్తున్నట్లు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఏసిఏ రాష్ట్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ విజయ్ కుమార్ క్రికెట్ విజయ్ తెలిపారు.ఈ మేరకు ఆదివారం పాయ్ వైస్రాయ్ హోటల్లో జూనియర్ సిపిఎల్ -1 పోస్టర్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా క్రికెట్ విజయ్ మాట్లాడుతూ అందరి సహకారంతో సిపిఎల్ వన్ ఎంతో విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. అందులో రంజి,స్టేట్స్,డిస్ట్రిక్స్ ఆడిన క్రీడాకారులు ఎంతో గొప్పగా ఆడి ఉత్తమ ప్రతిభ కనబరిచారని కొనియాడారు.ఆ మ్యాచులు ద్వారా వారు ఏపీఎల్ కు మరింత దగ్గరయ్యారని చెప్పడానికి ఆనందిస్తున్నానన్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఎపిఎల్, ఐపిఎల్ ఎక్కువమంది ఆడాలన్న ముఖ్య ఉద్దేశంతోనే సిపిఎల్ వన్ నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా చిన్న వయసు నుంచి క్రికెట్ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయాలనే సంకల్పంతో అతి త్వరలో జూనియర్స్ సిపిఎల్ -1 నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇందులో 12 పైన నుంచి 16 సంవత్సరాల లోపు ఉన్న క్రికెట్ క్రీడాకారులకు అవకాశం కల్పించనున్నామన్నారు. తద్వారా వారి ప్రతిభ మరింత చాటుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రత్యక్ష ప్రసారం ద్వారా 20-20 లీగ్ ఫార్మేట్ లో నిర్వహించే ఈ సిపిఎల్ లో టీంలను ఫ్రాంచైజీ ద్వారా దక్కించుకునేందుకు ఆసక్తి కలిగిన యజమానులు ముందుకు రావాలని క్రికెట్ విజయ్ కోరారు. మరిన్ని వివరాలకు సిడిసిఏ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్ 8886185559, సునీల్ 9000214966 నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఊక విజయ్ కుమార్,కార్పొరేటర్లు నరసింహచారి,నరేంద్ర,సిడిసిఏ కార్యదర్శి రవి,కోశాధికారి గిరి ప్రకాష్,ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి,శ్రీధర్ జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్,సభ్యులు కోలా హరిప్రసాద్,దివాకర్,రవి, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, గాలి వేణుగోపాల్ నాయుడు, శివప్రసాద్,రమణ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం కండి

**ఆశా వర్కర్ల జిల్లా శిక్షణా తరగతుల్లో కందారపు మురళి పిలుపు**






తిరుపతి జూన్ 29 మనం న్యూస్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వాలు సంయుక్తంగా కార్మికుల పట్ల అనుసరిస్తున్న దుర్మార్గపు విధానాలను నిరసిస్తూ జూలై 9 వ తేదీన నిర్వహింప తలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి పిలుపునిచ్చారు. ఆదివారం నాటి ఉదయం వేమన విజ్ఞాన కేంద్రం లో జరిగిన ఈ శిక్షణా తరగతులలో కందారపు మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం వర్కర్లు స్కీం వర్కర్లుగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలకు సేవలు అందిస్తున్నా వారి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరులు దారుణంగా ఉన్నాయని విమర్శించారు.

స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించమని అనేక ఏళ్లుగా సిఐటియు పోరాడుతున్న పట్టించుకోవడంలేదని మురళి గుర్తు చేశారు. ఆశా వర్కర్లు తిరుపతి జిల్లాలో పోరాడుతున్న తీరును ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు ఆర్ లక్ష్మి క్లాసులను ప్రారంభించి, ప్రాధాన్యతను వివరించారు. హిందుత్వ ప్రమాదం ప్రభుత్వ విధానాలపై సిఐటియు నేత మాధవ్, జాతీయోద్యమ నాయకులు వారి ప్రాధాన్యత గురించి జయచంద్ర, దోపిడీ అంశంపై కేఎన్ఎన్ ప్రసాదరావులు బోధించారు.

కార్యక్రమానికి ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం కవిత అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, ఉష, జానకి, అను తదితరులు హాజరయ్యారు.

%ళి9:09 జూఎ, 29/6/2025ఠి% ం91 81425 93568:

రంగంపేట క్రాస్ వద్ద ప్రమాదం: పూతలపట్టు జూన్29 (మనం న్యూస్): పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయింది సంబంధించిన పోలీసుల వివరాలు మేరకు రంగంపేట ఫ్లైఓవర్ సమీపంలో ట్రక్కు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది కడప నుంచి చిత్తూరు వైపు వస్తున్న ట్రక్ డ్రైవర్ నిద్రించడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు ఈ ఘటనలో డ్రైవర్ కి గాయాలు అయ్యింది అతన్ని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు ఈమెరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు

